www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 16 మే 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



వికలాంగుల సంక్షేమానికి ప్రాధాన్యత : కాకాణి

ప్రజాశక్తి -వెంకటాచలం :వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. వెంకటాచలం జెడ్‌పి హైస్కూల్ ప్రాంగణంలో సోమవారం విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాల పంపిణీ కోసం వైకల్యం నిర్ధారణ వైద్య శిబిరాన్ని తిరుపతి ఎంపి గురుమూర్తి తో కలిసి మంత్రి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వికలాంగులకు వైకల్యం శాతం ఆధారంగా అతి తక్కువ పింఛన్లు ఇచ్చేవారన్నాఉ. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత వికలాంగులకు వైకల్య శాతంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి రూ. 3, 000 రూపాయలు పింఛన్ అందజేస్తున్నారన్నారు. ఎంపి గురుమూర్తి మాట్లాడారు. ఎంపీపీ కవిత, మాజీ జెడ్పిటిసి మందల వెంకట శేషయ్య, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఎడి అక్బర్ అలీ, అలింకో సంస్థ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి కాకాణి

'ఉపాధి' హామీ చట్టాన్ని పరిరక్షించుకుందాం..!

○కలెక్టరేట్ వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా

○పని ప్రదేశంలో కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్ర ప్రభుత్వ కుయుక్తల నుంచి ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత కూలీలపై ఉందని వ్యవసాయ కార్మిక సంఘం నేతలు డిమాండ్ చేశారు. జిల్లాలో 'ఉపాధి' హామీ చట్టం పనులు జరుగుతున్న ప్రాంతంలో కూలీలకు మౌలిక వసతులు కల్పించాలని ఆ సంఘం డిమాండ్ చేసింది. ఉపాధి హామీ చట్టం పనులు నిర్వహిస్తున్న కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కూలీలు సోమవారం ధర్నా చేపట్టారు. ఈ ధర్నానుద్దేశించి ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య మాట్లాడుతూ పేదలకు పట్టెడన్నం పెడుతున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందని విమర్శించారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో చాలీ చాలని నిధులను 'ఉపాధి'కి ప్రభుత్వం కేటాయించడం దారుణమన్నారు. చట్టంలో పని ప్రదేశంలో కూలీలకు కల్పించాల్సినటువంటి వసతులు ఏవీ కల్పించకుండా అన్నింటినీ రద్దు చేయడం దుర్మార్గమన్నారు. పని ప్రదేశంలో వేసవిలో పనిచేస్తున్న కార్మికులకు కనీసం మజ్జిగ ,మంచినీళ్లు అందజేయకపోవడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. ఒకవైపున ఎండలో మండి పోతున్నాయని, కూలీలు ఎండలో పనిచేస్తున్నారు. ఉపాధి హామీ పథకం పనులు నిర్వహించే ప్రాంతంలో కూలీలు సేద తీరేందుకు నీడ కూడా ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. ఈ పనులు నిర్వహిస్తున్న ప్రాంతంలో ప్రమాదానికి గురైన కూలీలకు ప్రథమ చికిత్సలు అందజేసి ప్రాణ హాని నుంచి కాపాడేందుకు ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఏప్రిల్ మార్చి నుంచి జూలై వరకు చేసిన పనిలో సమ్మర్ అలవెన్స్ గా 40 శాతం కూలి అదనంగా ఇవ్వాల్సి ఉండగా వాటిని విస్మరించడం దారుణ మన్నారు. కూలీలను పనికి దూరం చేసే విధంగా కేంద్రం చర్యలు చేపడు తుందన్నారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలలకు వేతన బకాయిలు భారీగా ఉన్నాయన్నారు. ఒకవైపున గ్రామాల్లో పెత్తందారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పెత్తనం చెలాయిస్తు తప్పుడు మస్టర్లు వేయిస్తూ తప్పుడు కొలతలు చూపిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు మాట్లాడుతూ పేదలకు 200 రోజులు పని కల్పించాలని రూ.600లు వేతనంగా అందజేయాల న్నారు. బడ్జెట్లో నిధులు పెంచాలన్నారు. ఉపాధి హామీ చట్టానికి రెండు లక్షల కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా కేవలం ఈ సంవత్సరం రూ. 63 వేల కోట్లు కేటాయించడం దారుణమన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని పేదలకు దూరం చేసి వారి కడుపు కొట్టాలని కేంద్రం చూస్తుందని మరోవైపున అదాని అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు దేశ సంపదనంతా దొడ్డి దారిన కట్టబెట్టేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఉపాధి హామీ పనులు పాదపద్ధతిలో నిర్వహించి, కూలీలకు పే స్లిప్పులు అందజేయాలన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలివెంగయ్య, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరు మాల్యాద్రి, తంబి రమణయ్య నక్క రాధయ్య, సహాయ కార్యదర్శి దేవ కుమారి పెద్దబ్బయ్య విజయ్ కుమార్, దేవదానం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

మాట్లాతున్న నాయకులు

అంగన్‌వాడీ వర్కర్ కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి నెల్లూరు : అంగనవాడి హెల్పర్ గా పనిచేస్తున్న ఎన్ సంధ్యారాణి విధి నిర్వహణలో ఈనెల 11వ తేదీ మృతి చెందిందని, మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందజేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. సోమవారం కలెక్టరేట్లో స్పందన కార్యక్రమానికి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకత్వం హాజరై ఆ సమస్యను పరిశీలించి పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వై.సుజాతమ్మ, షేక్ రహెనాబేగం మాట్లాడుతూ వర్కర్లు, హెల్పర్లకు మినీలకు ఏడాదిలో రెండుసార్లు ప్రభుత్వమే మెడికల్ చెకప్ లు చేయించాలన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్‌కు వేతనంతో కూడిన మెడికల్ లీవులు ఇప్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో రావలసిన మూడు నెలల జీతాలు మినీ వర్కర్లకు 15 రోజుల వేసవి సెలవులు తక్షణం ఇప్పించాలని అట్లాగే 2022 మార్చి నెలలో రావలసిన పెండింగ్ జీతం అన్ని ప్రాజెక్టులలో వేయాలని కోరారు. జిల్లా అధ్యక్షురాలు వై సుజాతమ్మ కార్యదర్శి షేక్ రెహానా బేగం కోశాధికారి డి కొండమ్మ జిల్లా ఆఫీస్ బేరర్ నెల్లూరు అర్బన్ నుండి కామాక్షమ్మ పాల్గొన్నారు

ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని స్టోన్ హౌస్ పేట,తడికల బజార్ లో గల ఆర్.యస్.ఆర్ పురపాలక ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల (సెకండరీ గ్రేడ్ టీచర్ల) ఇండక్షన్ శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. సోమవారం నుంచి ప్రారంభమైన ఈ శిక్షణ 5 రోజుల పాటు నిర్వహిస్తామని కోర్సు సమన్వయ కర్త , ప్రభుత్వ డైట్, పల్లిపాడు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

పేదలకు భూములు పంచాలి : సిపిఎం

ప్రజాశక్తి -పొదలకూరు

మండలంలోని తాటిపర్తి పంచాయితీ పరిధిలోని బత్తులపల్లిపాడు గ్రామంలో సర్వే నెంబర్ 26 లో ఉన్న మేత పోరంబోకు భూమిని తాటిపర్తి గ్రామంలోని దళితులకు పంపిణీ చేయాలని తహశీల్దార్‌కు దళితులు, సిపిఎం నాయకులతో కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు కె పెంచలనరసయ్య, పొదలకూరు సిపిఎం కార్యదర్శి బి. మనోహర్ మాట్లాడుతూ తాటిపర్తి గ్రామంలోని సర్వే నెంబరు 26లో మేత పోరంబోకు పొలం ఉందన్నారు. దానిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారన్నారు. ఆ పొలం విషయంలో గతంలో అనేక పోరాటాలు జరిగాయన్నారు. కొంత భూమిని దళితులు సాగు చేసుకుం టుండగా, మహమ్మ దాపురం గ్రామానికి చెందిన జానీ సాహెబ్ అతని కుమారులు ఈ భూమిని ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వాస్తవంగా ఈ భూమికి సంబం ధించి 2018 లో ఆర్‌టి ఆక్ట్ కింద దరఖాస్తు చేయగా ఈ భూమి ప్రభుత్వాన్నిని తేలిందన్నారు. గతంలో ఉన్న గ్రామ సర్పంచి, సెక్రెటరీ కూడా ఈ భూమి ప్రభుత్వ భూమిని నిర్ధారించారన్నారు. గతంలో సర్వేనెంబర్ 26 లో 47.42 ఎకరాలు మిలటరీ వారికి భూమిని పంపిణీ చేసి ఉన్నారన్నారు. ఆ భూమిని గ్రామంలో కొంతమంది ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారన్నారు వారి కోరల నుంచి భూమిని విడిపించి మిలిటరీ వారికి భూమిని అందించాల్సి ఉందన్నారు. మేత పోరంబోకు స్థలాన్ని పేదలకు కేటాయించాలని చేయాలన్నారు. లేదంటే దీనిపైన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. దళితులు రంగయ్య, పెంచలయ్య, సంపూర్ణమ్మ, మహాలక్ష్మి, ఎం అనిత, తిరుపాలమ్మ, రాణి ఉన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి : సిఐటియు

ప్రజాశక్తి -నెల్లూరు

నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నాయకులు నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మరమ్మత్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నగర గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికులు వివిధ రకాల సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలుమార్లు అర్జీలు సమర్పిం చినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. రూరల్ గౌరవ అధ్యక్షులు కిన్నెర కుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్ ఎం సునీల్,ఎం అశోక్, మారుతి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కమిషనర్‌తో చర్చిస్తున్న సిఐటియు నాయకులు

ఎంపిడిఒ, ఎంఇఒ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు మండలం ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా చంద్రసేన్ ఎంఇఒ జబ్ వి ప్రసాద్ సోమవారం కార్యాలయానికి చేరుకున్న నూతన ఎంపిడిఒ, ఎంఇఒ స్థానిక సిబ్బందితో సమావేశాలు నిర్వహించి అందరూ సక్రమంగా పనిచేయాలని ఆయన కోరారు. కందు కూరులో పనిచేస్తున్న చంద్రసేన్ గుడ్లూరు బదిలీ చేయడంతో సోమవారం విధుల్లో చేరారు.

పారిశ్రామికవాడ కోసం పోరుబాట

ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు : రూరల్ నియోజకవర్గం పరిధిలోని ఆమంచర్ల ప్రాంతంలో పారిశ్రామికవాడ ఏర్పాటు కోసం రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి పోరుబాట ప్రారంభించారు. సోమవారం జిల్లాలో పారిశ్రామికవాడ ఏర్పాటు చేయడం వల్ల నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని, దాదాపుగా 10వేల మందికి ఉపాధి అవకాశం ఏర్పడుతుందని , ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళిఈ సమస్యను పరిష్కరిం చాలని కోరుతూ రూరల్ ఎంఎల్ఎ కలెక్టర్ హరినారాయణ్‌ను వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఆమంచర్లలో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు , మంత్రి నారాయణ కొన్ని వేల మందికి ఉద్యోగ అవకాశాల కోసం ఆమంచర్లలో పారిశ్రామిక సెజ్ ఏర్పాటు చేయాలని భావించారన్నారు. ఆ కార్యక్రమం ప్రారంభించాలని వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అధికార పార్టీ శాసనసభ్యుడిగా దివంగత నేత ఆనాటి పరిశ్రమల శాఖామంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి సహక సహకారాలతో మంత్రుల నుండి అధికారుల వరకు పలుమార్లు తిరిగానన్నారు. అయినప్పటికీ ఫలితం శున్యమన్నారు. ఆమంచర్ల పారిశ్రామికవాడ ఏర్పాటుచేస్తే దాదాపుగా 10 వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని, ఈ పారిశ్రామికవాడ కోసం పోరుబాట కార్యక్రమంలో భాగంగా మొట్టమొదటిగా జిల్లాకు కొత్తగా వచ్చిన కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి

వృద్ధులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి -గుడ్లూరు :మండలంలోని కొత్తపేట ఎస్సీ కాలనీలో ఉన్న తెలుగు బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ జార్జ్ ఆధ్వర్యంలో వద్ధులకు వస్త్రాలు, పండ్లను సోమవారం పంపిణీ చేశారు. చర్చికి హాజరైన వారికి అందజేశారు.

'ప్రకాశం' ఎన్‌సిసి విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

ప్రజాశక్తి -కందుకూరు :ఆంధ్ర బెటాలియన్ 34 పరిధిలోని ఇంజినీరింగ్, డిగ్రీ కాలేజీల ఎన్‌సిసి విద్యార్థులకు 10 రోజుల పాటు జరిగిన క్యాంపులో ప్రకాశం కళాశాల విద్యార్థులు రెండు విభాగాలలో గోల్డ్ మెడల్స్ సాధించారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య సోమవారం వెల్లడించారు. నెల్లూరు జిల్లా కావలి ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన క్యాంపుకు 20 మంది తమ విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. పది రోజులపాటు అన్నీ కాలేజీల విద్యార్థినీ,విద్యార్థులను గ్రూపులుగా చేసి డ్రిల్, ఆటల పోటీలు, రైఫిల్ ఫైరింగ్, షూటింగ్ నిర్వహించారని ప్రకాశం ఎన్‌సిసి ఐసి ఆఫీసరు ఎస్ఎం మీరవాలి వివరించారు. రైఫిల్ షూటింగ్‌లో మూడో సం వత్సరం ఇఇఇ విద్యార్థిని స్వాతి పూర్ణిమా రెండో స్థానాన్ని సాధించారన్నారు. వాలీబాల్ క్రీడా పోటీలలో 2వ సంవత్సరం మెకానికల్ విద్యార్థి లిఖిత్ పాల్గొన్న టీమ్ ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించినట్లు ఆయన తెలిపారు. 24వ ఆంధ్ర బెటాలియన్ ఆధ్వర్యంలో ఈ క్యాంప్ జరిగిందన్నారు.



19న కందుకూరులో వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 19న శుక్రవారం కందుకూరు బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉచిత వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ షేక్ రఫీక్ అహ్మద్ తెలిపారు. అర్హత కలిగిన వారికి బ్యాటరీతో నడిచే ట్రైసైకిల్, వినపడని వారికి హియరింగ్ మిషన్, నడవలేని వారికి వంకకర్రలు, చూపుమందగించిన వారికి టెస్టులు చేసి అవసరమైన కళ్లద్దాలు పంపిణీ చేయనున్నారు. వీటితో పాటు అన్ని టెస్టులు చేస్తారు. పరీక్షలకు హాజరుకాదలచిన వారు సంబంధిత సర్టిఫికేట్లు, ఒరిజనల్ ఆధార్, రేషన్‌కార్డు తీసుకురావాలన్నారు.

'స్పందన'కు 12 అర్జీలు

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి 12 అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమీషనర్ ఎస్.మనోహర్ తెలిపారు. సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు.

11కెవి విద్యుత్ లైన్ తొలగించరూ..

ప్రజాశక్తి - నెల్లూరు : 24 డివిజన్ పరిధిలోని జక్కా వెంకయ్య నగర్, ఇందిరమ్మ కాలనీల గుండా ఇళ్ల మధ్యలో వెళ్ల 11 కెవి కరెంటు లైన్ తొలగించాలని డివైఎఫ్ఐ, సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం 11 కె వి విద్యుత్తు లైన్ సమస్యను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలంటూ ఆ ప్రాంత సచివాలయ కార్యదర్శికి డివైఎఫ్ఐ, ఐద్వా జక్కా వెంకయ్య నగర్ కమిటీల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ ఆ ప్రాంత ప్రజలు ఇల్లు నిర్మిం చుకో వాలన్నా అక్కడ నివసించే వారందరూ ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో నన్న భయంలో ఉన్నారన్నారు. పరిశీలించి ఆ లైన్లను తొలగించాలన్నారు. డివైఎఫ్ఐ రూరల్ అధ్యక్షుడు వంకదారి శ్రీనివాసులు స్థానిక డివైఎఫ్ఐ నాయకులు బుజ్జయ్య, సాయి, హరి, ఐద్వా నాయకులు శాంతమ్మ, సుశీల, కుమారి, అనసూయమ్మ పాల్గొన్నారు.

'ఉపాధి' కూలీల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -ఉలవపాడు : మండలంలోని బద్దిపూడి గ్రామంలో ఉపాధి కూలీలతో సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ సోమవారం మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఈ పథకాన్ని పటిష్టంగా అమలు చేయడం కోసం అన్ని విధాల చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న
కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు : వేసవి సెలవుల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అదనపు క్లాసులు పేరుతో నారాయణ, శ్రీ చైతన్య, ఆర్ఎన్ఆర్, రావుస్, విశ్వ సాయి, ఓవెల్ వంటి కొన్ని ప్రయివేటు కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, జిల్లా విద్యాశాఖ వెంటనే స్పందించి ఆయా కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రూరల్ కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం నగరంలోని ఆర్ఐఒ ను కలిసి ఈ సమస్యపై స్పందించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ రూరల్ కమిటీ వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రూరల్ సహాయకార్యదర్శి సిసింద్రీ, ఉపాధ్యక్షులు లోకేష్ మాట్లాడుతూ ప్రస్తుతం రూరల్ ప్రాంతంలో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాలు, నారాయణ ,శ్రీ చైతన్య, ఆర్ఎన్ఆర్, విశ్వసాయి, ఓవెల్, రావుస్, కొన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ విద్యాశాఖ ఉత్తర్వులను భేఖాతార్ చేస్తూ ఇంప్రూమెంట్ క్లాసుల పేరుతో ఇంటర్ సెంకండ్ ఇయర్ తరగతులు నిర్వహిస్తున్నాయన్నారు. సమ్మర్ క్లాసుల నిర్వహణ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి రూ 20 వేల నుంచి రూ.40 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. ఈ సమాచారం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో పలు కాలేజీలు దగ్గరికి వెళ్లి నిరసన తెలియజేయడంతో కళాశాలల యాజమాన్యం విద్యార్థులను తరగతుల గదుల నుంచి బయటకు పంపించి వేశారన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మరి కొన్ని కాలేజీల్లో అయితే పూర్తిగా హాస్టల్లో కూడా ప్రారంభించి ఇష్టానుసారంగా విద్యార్థులను ఉదయం 8 నుండి సాయంత్రం ఏడు వరకు క్లాసులు నిర్వహిస్తున్నారు. వెంటనే ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు హాస్టల్ నిర్వహిస్తున్న యాజమాన్యాలపై ఆర్ఐవో కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ స్పందించని పక్షంలో ఆర్ఐఒ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రూరల్ సహాయ కార్యదర్శి సిసింద్రీ, ఉపాధ్యక్షులు లోకేష్, సోను,శివ , సిద్దు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి -పొదలకూరు :మండలంలోని ఆల్తుర్తి గ్రామంలో రూ.2. 33 కోట్లతో అభివద్ధి పనులకు ప్రారంభోత్సవాలను రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చేశారు. మండలంలోని ఆల్తుర్తి గ్రామంలో సోమవారం సాయంత్రం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పొడమేకల కండ్రిక గ్రామానికి కోటి 38 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మిం చామని తెలిపారు. ఆ గ్రామానికి రోడ్డు కావాలని ఆ గ్రామస్తులు తన తండ్రి కాకాణి రమణారెడ్డిని అడిగారని చెప్పారన్నారు. తాను జెడ్‌పి చైర్మన్ ఉన్న సమయంలో రూ. 2 లక్షలతో రోడ్డు నిర్మించినట్లు తెలిపారు. ఆ తర్వాత శాశ్వత రోడ్డు నిర్మాణానికి గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు..తొలుత ఆయన గ్రామంలో వివిధ అభివద్ధి పనులకు ప్రారంభోత్సవాలు జరిపారు. మండల వైసిపి నాయకులు జి. గోపాల్ రెడ్డి,కె చిన్న బ్రహ్మయ్య, వాకాటి శ్రీనివాసులు రెడ్డి ,మద్ది రెడ్డి రమణారెడ్డి, ఎం. శేఖర్ ,వేణుగోపాల్ రెడ్డి, ఆల్తుర్తి గ్రామ సర్పంచ్ పెనుబల్లి జయమ్మ ,ఉప సర్పంచ్ షేక్ ఖాదర్ భాషా , పెనుబల్లి. బాబుల్ రెడ్డి అట్ల. శేషారెడ్డి,అట్ల. పాపిరెడ్డి,పచ్చూరు. దశయ్య, లక్కు సురేష్ రెడ్డి ఉల్లిపాయల వెంకటేశ్వర్లు కండే మనోహర్ సూరి. అంకయ్య ఉన్నారు.

వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు : ఇఒ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంలో ప్రతి శనివారం వచ్చే భక్తులలో ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కెబి శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. వృద్ధులు, వికలాంగుల కోసం దేవస్థానంపైనున్న ప్రధాన గేటు దగ్గర నుండి దేవాలయం వరకు తీసుకెళ్లేందుకు రెండు బ్యాటరీ ఆటోలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. కళ్యాణ మండపం ముందున్న సమాచార కేంద్రం వద్ద రెండు వీల్‌ఛైర్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. దర్శనం త్వరితగతిన చేయించేందుకు, బయటకు వచ్చేందుకు క్యూలైనులో కాకుండా, ఇతర మార్గంలో నేరుగా పంపుతున్నట్లు పేర్కొన్నారు. వికలాంగులు, వయోవృద్ధులకు సహాయంగా మరొకరిని తీసుకెళ్లేందుకు అనుమతి ఇస్తున్నట్లు ఆయన చెప్పారు.

ఆత్మీయ అభినందనలు

కందుకూరు :భోధి ఉపాసకులు గాండ్ల హరిప్రసాద్ బోధి 75వ జన్మదిన సందర్భంగా జాషువా సాహిత్య సాంస్కతిక సంస్థ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సత్కారం కార్యక్రమం బుద్ధ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో జరిగింది. వక్తలు మాట్లాడుతూ బుద్ధుని బోధనలు మానవాళికి అందించిన మార్గం ద్వారా సమాజం మార్పుకు నిస్వార్థంగా కషి చేస్తూ జీవిస్తున్న గాండ్ల హరిప్రసాద్ భోధి మానవీయ విలువలు కలిగిన సమాజం కోసం పాటుపడుట కొరకు నిండు నూరేళ్ళు జీవించాలనీ ఆకాంక్షించారు. కార్యక్రమానికి గేరా చిరంజీవి అధ్యక్షత వహించారు. సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు ముప్పవరపు కిషోర్, చనమాల కోటేశ్వరరావు, వివి శేషయ్య, బిక్కు శ్రమణ అరియ బంతే,ప్రశంశా పత్రాన్ని అందజేసి సత్కరించారు. కట్టా సుచరిత, ఆర్ఎంపి సంధ్యారాణి, బౌద్ధాచర్య సంఘజ్యోతి, పూజల జయప్రకాష్, ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు,ఛైర్మెన్ రావులకొల్లు బ్రహ్మానందం, గేరా మనోహర్, వల్లూరి కోటేశ్వరరావు, కేవి శివయ్య, సిపిఐ నాయకులు బూసిసురేష్, సిపిఎం నాయకులు జివిబి కుమార్, మిరియం శ్రీనివాసులు, కామాక్షి, నాగరాజు, అఖిల్, దాసరి మల్లిఖార్జున, డి మల్లీ, కొండలరామ్, సుభానీ ఉన్నారు.

పెన్షనర్లు ఈకెవైసి చేసుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లా ట్రెజరీ, అకౌంట్స్ అధికారి సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేసి రిటైర్డ్ అయి పెన్షన్ తీసుకుంటున్న ప్రతి ఒక్కరువిధిగా ఈ నెల 20 వ తేదిలోగా ఈకెవైసి చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.ఎం గౌస్, ఎస్‌పివిఎస్ మూర్తి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది. పెన్షనర్ల సహాయార్థం ట్రెజరీ అధికారుల సూచనల మేరకు నగరంలోని జిల్లా ట్రెజరీ కార్యాలయం, డివిజనల్ సబ్ ట్రెజరీ కార్యాల యం, ఎన్‌జిఒ సంఘ భవనం, మూలాపేట ప్రాంతంలోని సరస్వతి సమాజం, ఎసి నగర్ ప్రాథమిక పాఠశాల, భక్తవత్సలనగర్ ప్రాంతంలోని పెన్షనర్ల భవన్, పాత జెడ్‌పి భవనంలో ఈకెవైసి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

'యువగళం' సంఘీభావ పాదయాత్ర

తోటపల్లిగూడూరులో..

తోటపల్లిగూడూరు :ఆంధ్రప్రదేశ్‌లో నాలుగేళ్లుగా రౌడీయిజం, గుండాయిజం వంటి దుర్మార్గపు పాలన సాగుతుందని, మరో ఏడాదిలో ఈ పాలనకు చరమ గీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి సోమి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. టిడిపి జాతీయ ప్రధాకార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువ గళం పాదయాత్ర 100 రోజులు దిగ్విజయంగా పూర్తి చేసుకు న్న సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం చంద్రమోహ న్ రెడ్డి తోటపల్లి గూడూరు మండలం నరుకూరు నుంచి సౌత్ ఆములూరు వరకు సంఘీభావ పాద యాత్ర చేపట్టారు. అయన మాట్లాడుతూ లోకేష్ యువ గళ్ళం పాదయాత్ర ఎంతో ఉ త్సాహంగా సాగు తోందని సో మిరెడ్డి పేర్కొన్నారు. టిడిపి పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, టీడీపి కన్వీనర్ సన్నారెడ్డి సురేష్ రెడ్డి, బొమ్మి సురేంద్ర కొణతం రఘుబాబు, మద్దిన గోపాల య్య నాయ డు, ముత్యాలు శ్రీనివాసులు, మన్నెం జితేంద్ర, ఇంగిలాల వెంకట చైతన్య కుమార్, వీరబోయిన గంగాధర్ ఉన్నారు.

కందుకూరు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు మద్దతుగా కందుకూరు నియోజకవర్గంలో సోమవారం చేపట్టిన సంఘీభావ పాదయాత్ర విజయవంతమైంది. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన పాదయాత్రకు, నియోజవర్గం నలుమూలల నుంచి వేల సంఖ్యలో పార్టీ నేతలు కార్యకర్తలు యువకులు మహిళలు పాల్గొన్నారు. మండలంలోని పెద్ద మోపాడు నుంచి కొండముడుసు పాలెం మీదుగా కందుకూరు పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహం వరకు సాగిన పాదయాత్రలో, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నాగేశ్వరరావుతో అడుగులు కలిపారు. సాయంత్రం నాలుగు 4గంటలకు పెదమోపాడు గ్రామంలోని రామాలయం, ఆంజనేయస్వామి, సాయిబాబా ఆలయాల్లో పూజల నిర్వహించిన అనంతరం పాదయాత్రను ప్రారంభించారు. కొండ ముడుసు పాలెం చేరుకున్న పాదయాత్రకు, గ్రామస్తులు వందల సంఖ్యలో ఎదురై ఘన స్వాగతం పలికారు. కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్డు జంక్షన్ వద్దకు పాదయాత్ర ప్రవేశించగానే, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రకు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభిస్తోందన్నారు. ప్రజలంతా ఈ వాస్తవాలను గుర్తించి రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయానికి సహకరించాలని నాగేశ్వరరావు కోరారు.

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర వంద రోజులైన సందర్భంగా కుప్పం నియోజ కవర్గం లక్ష్మీపురం నుంచి కుప్పం టిడిపి కార్యాలయం వరకు సంఘీభావ పాదయాత్ర సోమవారం నిర్వహించారు. ఈ పాదయాత్రలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వేలాదిమందిగా యువగళం పాదయాత్ర జెండాలను పట్టుకుని పాదయాత్రకు పార్టీ నాయకులు కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడారు. యువగళం పాదయాత్రకు ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సష్టించినా పాదయాత్రను విజయవంతం చేస్తున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కుప్పం ఇన్‌ఛార్జి పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ జి శ్రీనివాసులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నెల్లూరు : యువనేత లోకేష్ చేపట్టిన పాదయాత్రకు వస్తున్న స్పందన చూసిన సీఎం జగన్ నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని నెల్లూరు సిటీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఏద్దేవా చేశారు. యువ గళం పాదయాత్ర వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా సిటీ నియోజకవర్గంలో సోమవారం కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ బొమ్మ నుంచి ఆత్మకూరు బస్టాండ్ మీదుగా సాగిన ఈ ర్యాలీలో డీజే పాటలు యువత డ్యాన్సులతో సిటీ నియోజకవర్గంలో దద్దరిల్లింది. ఈ సందర్భంగా 100 అడుగుల యువగళం జెండాను కోటంరెడ్డి ప్రదర్శించారు. లోకేష్ చేపట్టిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుం దన్నారు. నియోజకవర్గాల్లో ఆయన పర్యట స్తుంటే ఎమ్మెల్యేల వెన్నులో వణుకు పుడుతుం దని అన్నారు.. లోకేష్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని.. వైసీపీ ఎమ్మెల్యేల అవినీతి అక్రమాలను లోకేష్ ఎండగడుతు న్నారంటూ కోటంరెడ్డి మండిప డ్డారు. రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకొన్న నాలుగేళ్లలో ఒక్క అభివద్ధి పని కూడా చేయని జగన్మోహన్ రెడ్డి కూసాలు కదులుతున్నా యన్నారు. టిడిపి హయాంలో వచ్చిన పరిశ్రమలన్నీ జగన్మోహన్ రెడ్డి దౌర్జన్యాలకు బెదిరింపులకు భయపడి పక్క రాష్ట్రాలకు తరలివెలుతున్నాయని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.. మాజీ మునిసిపల్ చైర్మన్ తాళ్ళపాక అనురాధ గర అధ్యక్షుడు మామిడాల మధు పాల్గొన్నారు.

నెల్లూరులో..

కందుకూరులో..


కుప్పంలో పాల్గొన్న ఎంఎల్‌సి శ్రీకాంత్

నినాదాలు చేస్తున్న టిడిపి నాయకులు

'యువగళం'కు టిడిపి నేతల సంఘీభావం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేస్తున్న 'యువగళం' పాదయాత్రకు సంఘీభావం తెలియజేస్తూ ఆత్మకూరులోని సోమవారం అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. 108 టెంకాయలు కొట్టి అక్కడ నుండి బైక్ ర్యాలీ మొదలుపెట్టి నెల్లూరు పాలెం సెంటర్, ఆటోటీసి మీదుగా బి.ఎస్.ఆర్. సెంటర్ నుండి బస్టాండ్ వరకు చేపట్టారు. స్థానిక బిఎస్ఆర్ సెంటర్లో నిర్వహించిన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి, పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, రూరల్ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు సుంకర వెంకట చౌదరి, కేతా విజయభాస్కర్ రెడ్డి, జిల్లా తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'యువగళం'కు మద్దతుగా మాలేపాటి పాదయాత్ర

ప్రజాశక్తి-కావలి

యువగళం లోకేష్ పాదయాత్ర 100 రోజులు పూర్తవుతున్న సందర్భంగా సోమవారం సంఘీభావం తెలియజేస్తూ కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు అధ్వర్యంలో కావలి పట్టణంలో దాదాపు 7.కి.మీ. పాదయాత్ర చేపట్టి ది గ్విజయంగా పూర్తి చేశారు. కావలి టిడిపి కార్యాలయం (రామూర్తిపేట) వద్ద కొబ్బరికాయ కొట్టి తన పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్ర పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమై అంబేద్కర్ నగర్ మీదుగా శివాలయానికి చేరుకొని ఆలయం వద్ద టెంకాయలు కొట్టారు. ఈ సందర్భంగా మాలేపాటి సుబ్బానాయుడుకి భారీ సంఖ్యలో మహిళలు హారతులు పట్టి, పూలమాలలు వేసి ఆశీర్వదించారు. భారీగా బాణాసంచా పేల్చి, టిడిపి పాటలకు పార్టీ శ్రేణులు డీజే స్టెప్పులు జోడించికోలాహలంగా పాదయాత్రను కొనసాగించారు. కృష్ణుడి బొమ్మ సెంటర్ నుండి ట్రంక్ రోడ్డు వరకుపూలవర్షంలో సుబ్బనాయుడుని పార్టీశ్రేణులను ప్రజలు ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ లోకేష్ యువగళం పాదయాత్ర మరింత విజయవంతంగా ముందుకు సాగి మిగిలిన 300 రోజులు 2750 కిలోమీటర్ల దూరం పూర్తి చేసుకోవాలని కోరుకొంటున్నామని తెలిపారు. పాదయాత్రలోదాదాపు 400మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన పాదయాత్ర

ప్రజాశక్తి-ఉదయగిరి

సంఘీభావ పాదయాత్ర ప్రజల ఆదరణ నిరాజాలతో దిగ్విజయంగా ముగిసిన టిడిపి ఇన్‌ఛార్జి ముత్తుముల నియోజక వర్గ పరిశీలకులు చెంచల బాబు యాదవ్ తెలిపారు. సోమవారం ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలోని టిడిపి ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గ పరిశీలకులు పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్ పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబుయాదవ్ మాట్లాడుతూ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గిద్దలూరు మండలం, కొంగలవీడు గ్రామంలోని అంకాలమ్మ దేవస్థానం నుండి గిద్దలూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వరకు సంఘీభావ పాదయాత్ర నిర్వహిచినట్లు వారు తెలిపారు. అనంతరం టిడిపి శ్రేణులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ అన్నీ వర్గాల ప్రజలు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

భోజనం, పండ్లు వితరణ

ప్రజాశక్తి బిట్రగుంట

బోగోలు మండలం మంగమూరు రోడ్డు జాతీయ రహదారి పక్కన ఉన్న భవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆదరణ కేంద్రంలో అనాథలకు సోమవారం రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు అత్త నక్కల రమణమ్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి కుమార్తె వెంకట మంజులమ్మ ఆద్వర్యంలో అనాథ బాలలకు భోజనం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరక్టర్ సింహాద్రి రావు మాట్లాడుతూ నక్కల రమణమ్మకు శాంతి చేకూరాలని అనాథలకు తమ సహకారం అందించినందుకు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావుకు వెంకట మంజులమ్మకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గోళ్ల మురళి, భాషా ఆదరణ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని రామతీర్థం పంచాయతీ ఆంజనేయపురం గ్రామంలో అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణం శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ గ్రామ సర్పంచ్ మర్లపాటి సుజనా ఉప సర్పంచ్ పామంజ్ నరసింహం వైసిపి కోవూరు నియోజకవర్గం యువజన విభాగం కమిటీ సభ్యులు ఆవుల శ్రీనివాస్ (వాసు), సచివాలయం కన్వీనర్లు కటారి సుబ్రమణ్యం దాసరి కరుణాకర్, స్కూల్ చైర్మన్ పూరీని హరిబాబు, నాయకులు పూరీని వెంకట్ రమణయ్య, నిమ్మలభాస్కర్, పుల్లయ్య, నాటారు భాస్కర్, దాసరి వెంకటేశ్వర్లు, వనమాల జనార్ధన్, పోలిరెడ్డి, బట్టికాల మల్లికార్జున, గ్రామస్తులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా మట్టి అక్రమ తవ్వకాలు

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని ముదివర్తి ఇసుక రీచ్‌లో మట్టి ఇసుక అక్రమ తవ్వకాలు ఏ విధమైన అనుమతులు లేకుండానే కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రజలు తెలియజేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు సమాచారం తెలిపిన పట్టించుకోవడం లేదన్నారు. కొంతమంది అక్రమార్కులు ప్రభుత్వ భూములు ఇరిగేషన్ చెరువులలో జెసిబి మిషన్ ద్వారా గ్రావెల్ తవ్వుకుంటూ పబ్బం గడుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు స్పందించి అక్రమ తవ్వకాలు నిలుపుదల చేసి ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి మర్రిపాడు క్లస్టర్‌కు చెందిన రైతులు 867పొగాకు బేళ్లను రైతులు వేలం కేంద్రానికి తీసుకురాగా, వీటిలో 829బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారనివేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 24పొగాకు బేళ్లను తిరస్కరించారన్నారు. అధిక బరువుతో ఉన్న 14పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారని తెలిపారు. వీటిలోఎన్ ఎస్ 20ఎన్ బి 01సి ఆర్03ఉన్నాయని తెలిపారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.200 కాగా కనిష్ఠ ధర రూ.189, సగటు ధర రూ.199.17నమోదు కాగా, వేలంలో 12మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారన్నారు.

ఎంఎల్‌ఎకు గిరిజనుల వినతి

ప్రజాశక్తి-అల్లూరు

కావలి ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో స్పందన కార్యక్రమానికి విచ్చేయగా ఆయన వద్ద గిరిజనులు చేరుకొని వారి గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా చైర్మన్, వైసిపి మండల ఎస్‌టిసెల్ అధ్యక్షుడు దాసరి పోలయ్య మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి అల్లూరు చెరువులో సంపదను దోచుకుంటున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. అంతేకాకుండా గిరిజనులకు చెందిన వలలను లాక్కొని ఎస్‌టిల పైన నకిలీ పత్రాలు సృష్టించి ఎస్‌సి, ఎస్‌టి కేసులు నమోదు చేయించారని ఆయన దృష్టికి తీసుకువచ్చారన్నారు. అప్పట్లో ఒక వైసిపి నాయకుడు ఒక్కొక్క గ్రామానికి లక్ష రూపాయలు ఇస్తామని నమ్మ బలికించి అంతా దోచుకెళ్లారని వివరించారు. స్పందించిన ఎంఎల్‌ఎ గిరిజనులకు ఆ చెరువు దక్క విధంగా సహకరిస్తానని తెలిపారు. నార్త్ ఆములూరు సర్పంచ్ షేక్ కరిముల్లాషా ఖాదర్

ఎంఎల్‌ఎతో తమ గోడు విన్నవించుకుంటున్న గిరిజనులు

మాట్లాడుతూ తమ గ్రామంలోని సిజెఎఫ్ఎస్ మిగులు భూములను ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు కేటాయించాలని కోరారు. అలాగే ఏనుగుల బావికి చెందిన పంచాయతీగుంట 8.60 సెంట్లు ఆక్రమించుకోవడం జరిగిందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వడ్డెపాలెం నుండి గొల్లపాలెం వరకు రోడ్డును ఏర్పాటు చేయాలని విన్నవించారు. అనంతరం ఎంఎల్‌ఎ మాట్లాడుతూ మండలంలో ఎక్కువగా పట్టా భూములు తీర ప్రాంతంలో ప్రభుత్వ భూములు అధికంగా ఉన్నాయన్నారు. రైతులు భూములకు సంబంధించి వన్ బి, అడంగల్ లేక అనేక ఇబ్బందులుపడుతూ ప్రభుత్వ పథకాలను పొందలేక పోతున్నారని తెలియజేశారు. ప్రతి రైతు సుభిక్షంగా ఉండాలనే దృక్పథంతో జగనన్న సాధికారిత సర్వే ఏర్పాటు చేసి హద్దురాళ్లను నిర్మించామన్నారు. తద్వారా రైతులు ఎంతో ప్రయోజనాన్ని పొందుతారని హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఆర్జీ రూపంలో లేదా సమాచారం తెలిపితే వెంటనే స్పందిస్తానన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఒ శ్రీదేవి, ఇఒపిఆర్‌డి పెంచల వీరేంద్ర, మండల కన్వీనర్ దండా కృష్ణారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, కోడూరు సాధక్ కుమార్ రెడ్డి, జెడ్‌పిటిసి చలంచర్ల వేణమ్మ, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, మండల ఉపాధ్యక్షులు గుమ్మడి సురేంద్ర తదితరులున్నారు.

బైక్ యాత్ర ప్రారంభం

ప్రజాశక్తి-జలదంకి

మండలంలోని అన్నవరం గ్రామానికి వైసిపి నాయకుడు అడవికొట్టు రాజు మా నమ్మకం నువ్వే జగనన్న, మా భవిష్యత్తు నువ్వే జగనన్న అనే కార్యక్రమాలను వివరించేందుకు సోమవారం బైక్‌యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ తెలియజేసేందుకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలు తిరిగి ప్రచారం చేయడానికి మోటార్ సైకిల్‌పై బయల్దేరారు. ఈ యాత్ర కావలి మీదుగా నెల్లూరు అక్కడి నుంచి కడప మీదుగా ఇడుపులపాయ అక్కడ రాజశేఖర్ రెడ్డి ఘాట్‌ను సందర్శించుకొని అక్కడనుండి పావులూరు గుట్ట చేరుకొని అక్కడ నుండి ఇచ్ఛాపురం వరకు అన్ని నియోజకవర్గాలు యాత్ర సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వైసిపి ప్రచార విభాగం జిల్లా అధ్యక్షులు పాలవల్లి మాలకొండ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుమ్మడి రమేష్, గృహసారథులు మల్లికార్జున రెడ్డి, మస్తాన్ రెడ్డి, శ్రవణ్, సురేష్ బాబు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

పవన్ కళ్యాణ్ ప్యాకేజీకే పరిమితం

- ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-కోవూరు

పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని అడ్డు పెట్టుకొని ప్యాకేజీ కోసం చంద్రబాబు తొత్తుగా ఉన్నారని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సవాల్ విసిరారు. పట్టణంలో సోమవారం జరిగిన గడప గడప కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. వారాహి వాహనాన్ని కూడ చంద్రబాబుకే ఇచ్చేస్తాడని ప్రసన్న అన్నారు, పవన్ మాట్లాడేఅప్పుడల్లా జగన్ పై లేని పోనీ విమర్శలు చేయడం చేతకాని రాజకీయమని పవన్ రాజకీయాల్లో పనికి రాడన్నారు. కాపు కులాలకు మద్దతుగా నిలిచిన పవన్, ముద్ర గడ పద్మనాభం కుటుంబం సభ్యులను అన్యాయంగా అరెస్ట్ అయినప్పుడు ఎందుకు పవన్ నోరు విప్పలేదన్నారు. రానున్న రోజుల్లో జన సేన పార్టీని కూడ చంద్రబాబు కాళ్ల దగ్గర పెడతారన్నారు, కోవూరుకు వచ్చి మాట్లాడి చూడు నీకే తెలుస్తుంది ఎవరు విలువ అనేది అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు దొడ్డం రెడ్డి నిరంజన్ రెడ్డి, ఎఎంసి చైర్మెన్ పచ్చిపాల రాధాకష్ణారెడ్డి , జెడ్‌పిటిసి శ్రీలత, ఎంపీపీపార్వతి, వైస్ ఎంపీపీ శివుని నరసింహ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, సచివాలయాల కన్వీనర్ కవరగిరి ప్రసాద్ పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

ప్రజాశక్తి-విడవలూరు

మండలంలోని నాడు-నేడు కింద ఎన్నికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన భవన నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సోమవారం ప్రధానోపాధ్యాయులకు ఎంపిడిఒ సూచించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ భవన నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం వారి ఖాతాలలో వేస్తారని, ఎక్కడా ఎటువంటి వాంఛనీయ సంఘటనలకు చోటుకు చేసుకోకుండా ఒక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఐటిఐలో దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని హసనాపురం గ్రామంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ)లో 2023-24 సంవత్సరానికి గానూ ఎలక్ట్రీషియన్ ఫిట్టర్ ట్రేడ్‌లలో మొదటి విడత ఖాళీలను భర్తీ చేయడానికి 10వ తరగతి పాసైన ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు కాలేజీ ప్రిన్సిపాల్ షేక్.గౌస్ బాషా సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిఐ కోసం అర్హత కలిగిన అభ్యర్థులు జూన్ 6వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఐటిఐ.ఎపి.govt.in అను వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

కళాశాలలో పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి

ఆల్తూరి రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన తరగతి గదులపై రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ సంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం ఇంటర్ మీడియాలో ఫెయిల్ అయిన విద్యార్థులకు నూతనంగా ఏర్పాటుచేసిన రెమెడియన్ క్లాసులకు కేటాయించిన తరగతి గదులను చూసి ఆర్‌డిఒ పద్మావతి, తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఏర్పాటు చేసిన అన్ని వసతులు ఉన్న తరగతి గదులను విద్యార్థులకు కేటాయించాలని ఆర్‌డిఒ సూచనల ఆదేశాలతో కళాశాల ప్రిన్సిపల్ కిరణ్ ఏర్పాటు చేసిన ప్రత్యేకంగా తరగతి గదులలో మౌలిక సదుపాయాలు ఏర్పాట్లను వారు పరిశీలించారు.

జెవివి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని కూరగాయల మార్కెట్, (రైతు బజార్) వద్ద కావలి పట్టణ జనవిజ్ఞానవేదిక అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు అధ్యక్షతన ప్రజలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ.రవికుమార్, అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముందుగా చిన్ని వెంకటరాజశేఖర్, వారి సతీమణి ఆలపాటి రాజేశ్వరి (మీనేస్తం స్వచ్ఛంద సంస్థ) దంపతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలు వేసవి తాపం తీర్చుకో వడానికి కూల్ డ్రింక్స్ తాగడమే మార్గంగా భావిస్తుంటారని తెలిపారు. అలాగే గ్లామర్ ఉన్న సినీహీరో, హీరోయిన్లు చేసే అద్భుత విన్యాసాలతో కూడిన టివి, వ్యాపార ప్రకటనలతో చాలామంది మోసపోవద్దని, విషపూరిత రసాయనాలతో కూడిన కూల్ డ్రింక్స్ తాగుతూ ఆరోగ్యాన్ని చెడగొట్టుకోవద్దని తెలియజేశారు. శీతల పానీయాలు (కూల్‌డ్రింక్స్) తాగడం వల్ల స్థూల కాయం, కిడ్నీ, లివర్ సంబంధ వ్యాధులు, అధిక రక్తపోటు, దంత క్షయం, ఎముకలు పెలుసుబారి పోవుట, కేన్సర్, పురుషత్వలోపాలు, మధుమేహం వంటి వ్యాధులు సంభవించి ఆర్థికంగా నష్టపోతుంటారన్నారు. కంపెనీ కూల్ డ్రింక్స్ బదులుగా పండ్ల రసాలు, నిమ్మరసం, చెరుకురసం, కొబ్బరి నీళ్ల,

మజ్జిగ పంపిణీ చేస్తున్న జెవివి నాయకులు

మజ్జిగ, పానకం, గంజి, రాగి అంబలి, మొదలైన సహజ పానీయాలు సేవించడం ద్వారా ప్రోటీన్లు, విటమిన్లు, ఐరన్, క్యాల్షియం, పొటాషియం, పీచుపదార్థం మొదలైన పోషక విలువలను శరీరానికి ఎంత ఆరోగ్యాన్నిస్తాయని తెలియజేశారు. కార్యక్రమంలో ట్రెజరర్ టి.సుబ్బరామశర్మ, ఉపాధ్యక్షులు పాపిశెట్టి. జానకిరామ్, కందికట్టు.నారాయణ, జె.వి.వి. సభ్యులు, ఈ కార్యక్రమానికి దాత చిన్ని వెంకట. రాజశేఖర్ (మీనేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ), జె.వి.వి. జాయింట్ సెక్రటరీ షేక్.ఖాదర్ భాషా, ఈ.సి. మెంబర్స్ జి.కళ్యాణి, వి.మల్లికార్జునరావు, ఎం.హరిచంద్రా రెడ్డి, లోక్‌అదాలత్ మెంబర్ ఎం.మాలకొండారెడ్డి, సీనియర్ జె.వి.వి. సభ్యులు గునకల. శివయ్య, కల్లయ్య, జాన్, తదితరులు పాల్గొన్నారు.

దళితుల భూముల్లో దురాక్రమణ తొలగించండి

ప్రజాశక్తి-కావలి

తమ అనుభవంలో ఉన్న గ్రామనత్తం భూమిని బాలిరెడ్డి ఆక్రమించుకున్నారని, దళితుల భూమి నుండి బాలిరెడ్డిని తొలగించాలని బోగోలు మండలం పాతబిట్రగుంట గ్రామ దళితులు ఆర్‌డిఒను కోరారు. దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లితో కలిసి సోమవారం ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోగోలు మండలంలోని పాత బిట్రగుంట గ్రామ అరుంధతీయవాడకు చెందిన సర్వే నెంబర్ 358లో 0.60 సెంట్లు గ్రామనత్తం భూమిని దాదాపుగా 70 సంవత్సరాల నుండి గ్రామ అవసరాలకు వాడుకుంటున్నామని తెలియజేశారు. పశువుల కొట్టాలు ఇతర అవసరాలకి వాడుతున్నామని తెలియజేశారు. కొంతకాలం వాకా బాలిరెడ్డి కొంత భాగంలో గడ్డివాములు వేసుకున్నారని, ప్రస్తుతం ఆ భూమి అంతా తనది అని అంటున్నారని వాపోయారు. వారి ఊరు ఇక్కడ కాదని, దూరమని తెలియజేశారు. తమ కాలనీలో ఉన్న స్థలాన్ని ఆక్రమించుకొని గడ్డివాములు వేసుకుంటున్నారని, తాము ఎన్నిసార్లు చెప్పినా వినడం లేదని, ఈ విషయం అనేకసార్లు కలెక్టర్ దృష్టికి స్థానిక తహశీల్దార్ దృష్టికి తెలియజేశామని తెలిపారు. గ్రామనత్తం భూమి కాబట్టి ఎవరికి హక్కు లేదని చెప్పారన్నారు. తమ అరుంధతీయవాడ అవసరాల

తమ బాధను తెలియజేస్తున్న బాధితులు

కోసం ఉపయోగించుకున్న భూమిని ఈ విధంగా దౌర్జన్యంగా ఆక్రమించు కోవడం అన్యాయమని తెలియజేశారు. ప్రభుత్వం వారు స్థానిక విఆర్‌ఒ అందరూ ఈ భూమిపై విచారించి ఎవరికి హక్కులు లేవన్నారు. కాబట్టి 70 సంవత్సరాల నుంచి భూమికి తమకు హక్కులు కల్పించి, అరుంధతీయ వాళ్ల మాతమ్మ తిరునాళ్లు, ఇతర శుభకార్యాలకు ఉపయోగించే భూమిని ధనవంతులు గడ్డి వాములకు ఉపయోగించుకోవడం అన్యాయమని తెలియజేశారు. స్థానిక నాయకులు వారికే సపోర్ట్ చేస్తున్నారని, మహాలక్ష్మి మెడికల్స్ యజమాని దొంగ డాక్యుమెంట్లతో దళిత ఇండ్ల స్థలాలను 20 సంవత్సరాల నుండి దౌర్జన్యంగా ఆక్రమిస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో కొండమ్మ, రాంబాబు, సత్యవతమ్మ, పలువురు పాల్గొన్నారు.

అర్జీదారులకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి

ఆర్‌డిఒ కార్యాలయంలో జరిగే స్పందనకు వచ్చే అర్జీదారులకు భోజనం ఏర్పాట్లు అభినందనీయమని రామాయపట్నం పోర్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి పేర్కొన్నారు. సోమవారం రెడ్‌క్రాస్ సమకూర్చిన భోజన పొట్లాలను పద్మావతి స్పందన అర్జీదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ కేంద్రంలో జరిగే స్పందనకు, దూరప్రాంతాల నుండి పెండింగ్ సమస్యల పరిష్కారానికి వచ్చే అర్జీదరుల ఆకలి తీర్చాలని ఆర్‌డిఒ శీనానాయక్‌కు ఆలోచన రావడం, దానిని రెడ్‌క్రాస్ వారు ఆచరణలో పెట్టడం ప్రశంసనీయమని తెలిపారు. దాత రొటేరియన్ తుమ్మలపల్లి గోపాలకృష్ణమూర్తిని ఆమె అభినందించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సిబ్బంది, దళిత సంఘర్షణ సమితి అధ్యక్షులు మల్లి పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎకు ఎపిజెఎసి వినతి

ప్రజాశక్తి-విడవలూరు

సమస్యలు ప్రభుత్వానికి చెబుదాం.. అంటూ ఎపిజెఎసి అమరావతి మూడవ దశ ఉద్యమ కార్యాచరణలో భాగంగా సోమవారం ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఎపిజెఎసి అమరావతి నెల్లూరు జిల్లా శాఖ వినతిపత్రం అందజేసింది. ఎపిజెఎసి అమరావతి నెల్లూరు జిల్లా శాఖ అసోసియేట్ చైర్మన్ ఈవీఎం శరత్ బాబు ఆధ్వర్యంలో కోవూరు గడపగడపకు కార్యక్రమంలో పాల్గొంటున్న ఆయనను కలిసి సమస్యను వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శరత్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని 71 రోజులుగా ఉద్యమం చేపడుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలోని అందరు ఎంఎల్‌ఎలు, ఎంపిలు వినతిపత్రం ఇచ్చి వారి ద్వారానైనా ప్రభుత్వానికి సమస్యను విన్నవించే విధంగా ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రంగా ముందుకు తీసుకుని వెళ్లనున్నట్లు శరత్ బాబు తెలిపారు. కార్యక్రమంలో అమరావతి జెఎసి నెల్లూరు

వినతిపత్రం అందజేస్తున్న ఎపి జెఎసి నాయకులు

జిల్లా టీం సభ్యులు ప్రధానోపాధ్యాయ సంఘం తరపున వావిళ్ల హెడ్మాస్టర్ మురళీధర్, ఊటుకూరు హెడ్మాస్టర్ బుజ్జయ్య, ఎస్-ఎల్‌టిఎ తరపున మునీంద్ర, రఫీ, ఆఫీస్ బేరర్లు చైతన్య, శ్రీకాంత్, చిన్నయ్య, రమణయ్య, రాజేష్, రవీంద్ర, సత్యం, తదితరులున్నారు.

సర్పంచ్ హక్కులపై అణచివేత

ప్రజాశక్తి-కలిగిరి

మండలంలో అధికార పార్టీ నేతల మాటలు విని ఎంపిడిఒ కళాధర్ సర్పంచుల అధికారాన్ని అణిచివేస్తున్నాడని టిడిపి నాయకులు సోమవారం ఎంపిడిఒ కార్యాలయంలో వాపోయారు. మండల కన్వీనర్ బీజం కృష్ణారెడ్డి నేతృత్వంలో రావులకొల్లు సర్పంచ్ వెంగప నాయుడు మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ను పంచాయతీ తీర్మానం లేకుండానే ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. పనులు చేయాలంటే పంచాయతీ తీర్మానం అవసరమైనప్పుడు ఫీల్డ్ అసిస్టెంట్ నియామకంలో కూడా అలాగే చేయాలి కదా అని ఎంపిడిఒను ప్రశ్నించారు. రావులకొల్లులో మొక్కల విషయంలో అవినీతి జరిగిందని వాపోయిన ఫలితం లేకపోయిందన్నారు. గత కొంతకాలంగా గ్రామంలో ఉపాధి హామీ పనులు లేక నిరుపేదలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మొక్కల అవకతవకలపై ఫీల్డ్ అసిస్టెంట్‌ను తీసివేసిన మళ్లీ అధికార పార్టీ నేతల సహాయంతో అతని విధుల్లోకి తీసుకోవడం సమంజసం కాదన్నారు. ఎంపిడిఒ పనితీరుపై ఆఫీసు బయట టిడిపి నాయకులు కాకు మహేష్, సిహెచ్ తాతయ్య, సిహెచ్ జయరామిరెడ్డి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు కె.మల్లికార్జున్‌రెడ్డి, కె.చంద్రమౌళి, సర్పంచులు వరప్రసాద్, మాధవ, కొండ స్వామి పాల్గొన్నారు.

'ఉపాధి' కూలీల సంఖ్యను పెంచాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం అందరికీ పని కల్పిస్తుందని అందుకు తగిన విధంగా కూలీలను పెంచాలని నెల్లూరు డ్వామా ఎపిడి గాయత్రీ దేవి అన్నారు. సోమవారం స్థానిక కార్యాల యంలో క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు సిబ్బందికి, సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలం అయినందున తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉదయాన్నే పనికి వెళ్లి ఎండ తీవ్రత అయ్యే సమయానికి ఇంటికి చేరుకునే విధంగా ప్రణాళికను రూపొందించుకొని అందుకు తగిన విధంగా పనులు చేయాలన్నారు. అలాగే ప్రస్తుతం కూలీలు మండలంలో 3356 మంది రోజుకు పని చేస్తున్నారని, ఆ సంఖ్యను 4వేల పైగా తగ్గకుండా సిబ్బంది వాళ్లను ప్రోత్సహించి పనులకు వచ్చే విధంగా చూడాలన్నారు. అలాగే తరచూ పని ప్రదేశాలకు వెళ్లి వారికి గిట్టుబాటు కూలి అందే విధంగా తగు సూచనలు చేసి పనులు కల్పించాలన్నారు. అనంతరం రామాపురం గ్రామంలో సాగులో ఉన్నటువంటి పండ్ల తోటను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు సలహాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎపిఒ శ్రీనివాసులు, ఈసీ హాజరత్, చెన్నయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

మొక్కలను పరిశీలిస్తున్న గాయత్రీదేవి

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో వైసిపి నాయకుడు ఆవుల వాసు మజ్జిగ చలివేంద్ర ఏర్పాటు చేసి ప్రజలకు ప్రయాణికులకు మజ్జిగ అందజేశారు. వేసవి దృష్ట్యా బస్టాండ్ సెంటర్లలో ప్రయాణికులు తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-విడవలూరు

సముద్ర తీర ప్రాంతాలైన డెల్టా ఏరియా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెరుగుతున్న ఉష్ణోగ్రతలు అత్యధికంగా రాష్ట్రంలో 47 డిగ్రీలు ఎక్కువగా రావచ్చని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా అధికారులు తెలియజేశారు. ప్రతి ఒక్కరు రోజు ఆరు ఏడు లీటర్లు మంచినీరు తాగుతూ ఎండల్లో తిరగకుండా ఉండాలన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

పడవల వెంకట తులసీరామ్, తండ్రి **రామచంద్రయ్య,** డోరు నెం.24-1-554, మూలాపేట, నెల్లూరు అను నేను మా యింటి నుండి ట్రంక్ రోడ్డు వెళ్తున్నప్పుడు **తే22-03-2023 దిన** నా **పాస్‌పోర్ట్ (B-5508153)** పోయినది. కనుక ఎవరికైనా దొరికినచో తెలియజేయగలరు.

ఇట్లు
పడవల వెంకట తులసీరామ్
24-1-554, ఫ్లాట్ నెం.203, దేవీగార్డెన్స్, మూలాపేట, నెల్లూరు, సెల్: **8074073121**